పారిశుధ్య ప్రమాణాలు పెంచేలా చర్యలు

జడ్సీ స్నేహ శబరీష్

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 6 : పారిశుధ్య ప్రమాణాలు పెంచేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, రోడ్లపై చెత్త పడకుండా, డెబ్రిస్ డంపింగ్ కాకుండా నిఘా పెంచాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ అధికారులకు సూచించారు. గార్బేజ్ వనరబుల్ పాయింట్(జీవీపీ)లు పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో జడ్సీ స్నేహ శబరీష్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జీహెచ్ ఎంసీ-19వ సర్కిల్‌లో ఉన్న జీవీపీలు, ఇప్పటివరకు తొలగించిన జీవీపీలు, డెబ్రిస్ డంప్ అవుతున్న ప్రాంతాలతోపాటు ఇతర శానిటేషన్ సమస్యలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, ఏఎంఓహెచ్ డాక్టర్ కె.ఎస్.రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న జడ్సీ స్నేహ శబరీష్

నేటి నుంచి గ్రామాల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 6 : నేటి నుంచి గ్రామాల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వసంతలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఈనెల 7 నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో శానిటేషన్ డ్రైవ్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏడు రోజులపాటు జరిగే ఈ శానిటేషన్ డ్రైవ్‌లో అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

28న వరంగల్‌లో యువజన సమ్మేళనం

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 6: దేశంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై రామన్, రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈనెల 28న వరంగల్‌లో 'దేశ పాలకుల విధానాలు -యువత కర్తవ్యం' అనే అంశంపై జరిగే సదస్సు, యువజన సమ్మేళనానికి యువత అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సమ్మేళనానికి సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛతను కాపాడటంలో భాగస్వాములు కావాలి

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 6 : స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగస్వాములయ్యే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సంఘాలకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వివిధ రుణసాయం అందించి ప్రోత్సహించనున్నట్లు యూసుఫ్‌గూడ సర్కిల్ యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటకిషన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం యూసుఫ్‌గూడ పోలీస్ బెటాలియన్‌లోని మంజీర కమ్యూనిటీ హాల్‌లో ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు బ్యాంకర్‌లతో అవగాహన నిర్వహించారు. ఇండియన్ బ్యాంక్ బాలానగర్ బ్రాంచ్ మేనేజర్ ఉషారాణి, ఏఎంఓహెచ్ డా.కేఎస్ రవి,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేశా

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 6 : గత ఐదేళ్లుగా సహకరించిన ప్రజలతో కలిసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని పిల్లోని గూడ గ్రామ సర్పంచ్ కర్రె బుచ్చమ్మ తెలిపారు. ఐదేళ్ల పదివికాలం పూర్తి కావడంతో ఆమె మంగళవారం పాలకవర్గంతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులను, అంగన్‌వాడి టీచర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహ, జుర్కి రమేష్, మాజీ వార్డు సభ్యులు సుధాకర్, బాలమణి, అనసూయ, ఉమజ్యోతి, సిద్ధులు, ఎస్ సుధాకర్, ఉపాధ్యాయులు రాధాకృష్ణ, అనితా, జ్యోతి, లావణ్య, ఆశవర్కర్ సుమతమ్మలతో పాటు పలువురు ఉన్నారు.

ఘనంగా అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 6 : అఖిల భారత పెన్షనర్ల దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం(రాజీవ్‌నగర్ శాఖ) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌నగర్ కాలనీ కమ్యూనిటీహాల్లో జరిగిన ఈ వేడుకలకు పెన్షన్ చెల్లింపు అధికారి(పంజాగుట్ట) శివకుమార్ విచ్చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.చంద్రశేఖర్ పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కృష్ణశర్మ సభకు అధ్యక్షత వహించగా, మొత్తం 11 మంది సీనియర్ పెన్షనర్లను జ్ఞాపికలు, శాలువాలతో సన్మానించారు. కృష్ణశర్మతోపాటు పెన్షనర్ల సంఘం ప్రతినిధులు పి.శ్యాంరావు, పెంటయ్య, టి.ఇంద్రసింగ్, ఈశ్వరయ్య, భుజంగరావు, ఎం.బద్రుద్దీన్, ఎండీ ఇషాక్, లక్ష్మీకుమారి, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానకు పరికరాలు అందజేత

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 6: సామాజిక బాధ్యతలో భాగంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ఏర్పాటు చేసుకున్న 'సోషల్ రెస్పాన్సిబులిటీ టీమ్' ప్రతినిధులు మంగళవారం శ్రీరాంనగర్‌లోని సర్కారు దవాఖానను సందర్శించారు. ఈ దవాఖానకు వచ్చే గర్భిణుల వైద్య పరీక్షల నిమిత్తం రెండు వైద్య పరికరాల(డాప్లర్స్)ను వారు సమకూర్చారు. వీటిని టీఎస్ ట్రాన్స్‌కో రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎస్ఎస్ ప్రసాద్ దవాఖానకు చెందిన డాక్టర్ ఝాన్సీ రెడ్డికి అందజేశారు. ఇదే దవాఖానకు గత నెలలో రెండు వీల్‌చైర్స్‌ను అందించామని విద్యుత్‌సౌద అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీనివాస్‌రెడ్డితోపాటు లియాఖత్‌అలీ, సుశీల్‌కుమార్, సుబ్రమణ్యంరాజు, వీరేందర్‌రెడ్డి, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరికరాలను డాక్టర్ ఝాన్సీరెడ్డికి అందజేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

దేశ సమగ్రత, లౌకికవాదాన్ని కాపాడుకోవాలి

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 6 : దేశంలో లౌకికవాదం, జాతీయ సమగ్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ డి.సుధాకర్ అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం, పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధంతో ప్రపంచంలో అనేక రకాల అస్థిర వాతావరణం నెలకొన్నదని, దీంతో ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నారు. ఈ నెల 11న ఢిల్లీలో జరిగే సంఘం జాతీయ సమావేశాల్లో శాంతి ఉద్యమం బలోపేతం, యుద్ధ వ్యతిరేక కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. సంఘం నాయకులు బొమ్మగాని ప్రభాకర్, రఘుపాల్, కే.విల్, జి.నాగేశ్వరరావు,గురుబచ్చన్ సింగ్,తిప్పర్తి మహేశ్,రవికిశోర్, నరేందర్ ప్రసాద్,డాక్టర్ సమత,శ్రీనివాస్, మూర్తి, యాదయ్య,గుర్రం వెంకట్‌రెడ్డి, తిరుపతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మె

మణికొండ, ఫిబ్రవరి 6 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ మండల కన్వీనర్ దప్పు నవీన్‌కుమార్ అన్నారు. గండిపేట మండలం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం కార్మికులతో సంతకాల సేకరణ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ సమ్మెలో గ్రామీణ భారత్ బంద్‌లో మున్సిపల్ కార్మికులు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మైపాల్, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, హైమద్, వంశీ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో యువకుడి మృతి

బండ్లగూడ, ఫిబ్రవరి 6 : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఏఈ హతిరాం తెలిపిన ప్రకారం... చాంద్రాయన్‌గుట్ట ప్రాంతంలో నివాసం ఉండే సలీం(30) విద్యుత్ శాఖలో సోహెబ్ అనే కాంట్రాక్ట్ వద్ద ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, సోమవారం సాయంత్రం ఉప్పర్‌పల్లి రెడ్డి బస్తీలో విద్యుత్ స్తంభంపై పని చేస్తుండగా... గుర్తు తెలియని వ్యక్తి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీడర్ వేసి విద్యుత్ లైన్‌ను ఆన్ చేశారు. దీంతో సలీం విద్యుత్ షాక్‌కు గురై స్తంభంపైనే ఉండిపోయాడు. విషయం తెలుసుకున్న అధికారులు విద్యుత్ లైన్ ఆపివేసి అతడిని కిందకు దింపి స్థానిక ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు సలీంకు భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏఈ రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫీడర్ ఆన్ చేసిన వ్యక్తిని గుర్తించేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీసీలకు 50%రిజర్వేషన్లు అమలు చేయాలి

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 6 : బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ 9వ తేదీ వరకు న్యూఢిల్లీలోని జంతర్-మంతర్ వద్ద జరిగే మహాధర్నాకు బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బీసీలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీల సమస్యలతోపాటు హక్కుల సాధనకు ఈ మహాధర్నా చేపట్టినట్లు ఆయన తెలిపారు.

క్రీడల్లో రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలి

క్రీడల్లో యువత రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీ.ఎన్.రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఎస్‌పీఆర్‌హిల్స్ గ్రౌండ్స్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భావా నిశంకర్, నియోజవర్గం కాంగ్రెస్ నాయకుడు ఉపేందర్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. టోర్నీ ఆర్గనైజర్ స్వామి, నాయకులు పాల్గొన్నారు. -వెంగళరావునగర్,ఫిబ్రవరి 6

ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడండి

● బండ్లగూడ కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ, ఫిబ్రవరి 6 : ఆస్తి పన్నుదారులు ఆస్తిపన్నును చెల్లించి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22 డివిజన్ల పరిధిలో ఆయన ఆస్తి పన్ను వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఆస్తిపన్ను వసూలు తీరును పరిశీలించారు. పలువురి ఆస్తి పన్ను దారులకు ఆస్తి పన్నుపై అవగాహన కల్పించి పన్ను చెల్లింపు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2023-2024 ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతుండటంతో కార్పొరేషన్ పరిధిలోని ఆస్తిపన్ను దారులు తమ ఆస్తి పన్నులను చెల్లించడంతో పాటు ట్రేడ్ లైసెన్స్‌లను పునరుద్ధరించుకోవాలని కోరారు. ఆస్తి పన్ను వసూలు ద్వారా కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

ఆస్తిపన్ను వసులును పర్యవేక్షించిన కమిషనర్ శరత్‌చంద్ర

బైక్ అదుపుతప్పి యువకుడు దుర్మరణం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6:బైక్ మీద వెళ్తుండగా అదుపుతప్పి గోడను ఢీకొట్టిన ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. గుల్షన్ కాలనీలోని కేకే రెసిడెన్సీలో నివాసం ఉంటున్న మహ్మద్ అర్షద్(22) తన తండ్రి మహ్మద్ అహ్మద్‌తో కలిసి 7 టూంబ్స్ సమీపంలో ఐస్‌క్రీమ్ పార్లర్ నిర్వహిస్తుంటాడు. ఇటీవల పార్లర్‌కు రినోవేషన్ పనులు నడుస్తున్నాయి. సోమవారం రాత్రి పనులు చూసుకున్న అర్షద్ మంగళవారం తెల్లవారుజామున 5గంటలకు యాక్టివా వాహనంపై ఇంటికి బయలుదేరాడు. స్థానిక సమతాకాలనీ శ్మశాన వాటిక సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి గోడకు ఢీకొట్టాడు. దీంతో అతడిని స్థానికుల సాయంతో ఓ హాస్పిటల్‌కు తరలించగా..అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి తండ్రి అహ్మద్ ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

బండ్లగూడ, ఫిబ్రవరి 6: బండ్లగూడలోని ఓనగర్‌లో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను ఏర్పాటు చేయాలని కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నె నవీన్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి క్రాంతికిరణ్, కోశాధికారి బాపురెడ్డిలు విద్యుత్ అధికారి ఏఈ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM XIII ADDL METROPOLITIAN MAGISTRATE RANGA REDDY COURTS AT: RAJENDRA NAGAR
O.S.NO: 372/2022
Between:
1)Smt.Sangapaga Vedamani W/o Late Param jyothi
2)Smt.Sangapaga Himabindu D/o Late S.Param Jyothi
3)Smt.Sangapaga Sirisha D/o Late S.Param Jyothi
... Plaintiffs
AND
1) The Shamsabad Municipality Rep by its Commissioner Shamshabad
2. All Concerned
... Defendants
Please take notice that the above named Plaintiffs have filed the above said OS to declare them as legal heirs of the Deceased Sri.Sangapaga Param Jyothi S/o S.K.Daniel who is died on 21.11.2019 and if anybody has got any objection for the same, they may file their objections on **22.02.2024** before the above mentioned Hon'ble Court at **10.30 AM** and if no objection is received on that day, then the Hon'ble Court will decide / adjudicate the matter on merits.
// By Order of the Hon'ble Court //
M/s. V.S.R.M.V.PRASAD SANAKA P Neela Raju
Muddam Vishal Reddy Advocates
FLAT NO.206, Anuradha Apartments, H.No. 8-3-982/5, Srinagar Colony, Yellareddyguda, Hyderabad.
(COUNSEL FOR THE PLAINTIFFS)

PUBLIC NOTICE
General public is hereby inform that our Client **SRI KONDA MADHUSUDAN S/o LATE SURENDER**, aged about 32 years Occ: Business, R/o H.No. 2-65, Pedda Thupra (V), Shamshabad (M), R.R Dist, T.S- 509325. Have entered into an Agreement of Sale to purchase the **Plot No: 51, Ad.400 Sq Yards or 334.4 Sq Meters, in Sy.No's: 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10 & 11, Situated at Pedda Thupra (V & G.P), (MAKTHA KAMAR NAGAR), Shamshabad (M), R.R Dist, T.S.,** and Bounded by **North:** 33'-00" Wide Road, **South:** Plot No.52, **East:** Plot No. 65, **West:** 33'-00" Wide Road, from its lawful owners 1. Sri Mohammed Abdul Khaliq and 2. Sri Mohammed Abdul Khadir Both S/o Late Mohammed Sharif, through their Registered GPA Holder, **Sri SYED ISMAIL S/o. SYED GULAB,** through bearing Doct No: 1502/2022, Dt: 15-02- 2022, with valid sale consideration.
If any person or persons, banks, financial institutions, Govt. Department public or private authorities, Etc, Whomsoever having any objection/ claim/ right over the property for the said transaction may approach to my office along-with all relevant original documents, etc. within (15) days from the date of this publication. Thereafter, no claim or anybody will be entered and my client will proceed for registration to complete the sale transaction.
M.Y LAW FIRM & ASSOCIATES
M.YADAIAH GOUD, Advocate
Flat No.201, JD Residency, Brundavanam Township, Shamshabad Municipal, R.R Dist, T.S. 501 218, Cell No.9182541234

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలో ఆర్టీసీ ఉద్యోగికి మెడల్స్

బండ్లగూడ, ఫిబ్రవరి 6 : ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రస్థాయి స్విమింగ్ పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్‌ను సాధించిన ఆర్టీసీ ఉద్యోగి కొంగళ్ల శ్రీనివాస్‌ను ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లైఫ్ చైర్మన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ఘనంగా సన్మానించి అభినందించారు. గంగరాజు ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన విజయవాడ కృష్ణా నదిలో 24వ కృష్ణా రివర్ స్విమ్మింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో దుర్గా ఘాట్ నుంచి ప్రకాశం బ్యారేజీ చివరి వరకు (1.5కిలో మీటర్) 38 నిమిషాల్లో 50 నుండి 60 ఏండ్ల ఏజీ గ్రూప్ కేటాగిరిలో ఆయన స్విమింగ్ చేసి ఉత్తమ ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించాడు. దీంతో అసోసియేషన్ సభ్యుడు కొంగళ్ల శ్రీనివాస్‌ను సన్మానించి మెడల్స్‌ను అందజేశారు. అయితే ఈనెల 12,13తేదీల్లో గోవాలో జరిగే జాతీయ పోటీలకు ఆయన ఎంపికైనట్లు శ్రీనివాస్ తెలిపారు. స్విమింగ్ పోటీలో పాల్గొనేందుకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సహకారం ఉందని, ప్రభుత్వం ప్రోత్సాహకం కూడా ఉంటే అంతర్జాతీయస్థాయిలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

మెడల్ సాధించిన టీఎస్ ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న గోకరాజు

గంగిడి పుల్లారెడ్డికి ప్రశంసాపత్రం అందజేస్తున్న గోకరాజు

అత్తాపూర్ వాసీ..

అత్తాపూర్, ఫిబ్రవరి 6: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గుంటూరు కృష్ణానదిలో నిర్వహించిన ఈతల పోటీలో అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడకు చెందిన గంగిడి పుల్లారెడ్డి మొదటి బహుమతి సాధించాడు. 33 నిమిషాల్లో 1.5 కిలో మీటర్ల దూరాన్ని దాటి తన సత్తాచాటాడు. ఈ సందర్భంగా ఆక్వా డివిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు, మాజీ ఎంపీ గోకరాజు రంగరాజు పుల్లారెడ్డికి ప్రశంసాపత్రం అందజేశారు. గత సంవత్సరం కూడా పుల్లారెడ్డి ఈతల పోటీలో మొదటిస్థానం నిలిచాడు.

గ్యాస్ లీకైపేలుడు యువకుడికి గాయాలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6: గ్యాస్ లీక్ కావడంతో పేలుడు సంభవించి ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వివరాలిలా ఉన్నాయి. రాజేశ్ వల్లభనేని అనే యువకుడు కృష్ణానగర్‌లో తొమ్మిదేండ్లుగా అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో నిద్రలేచిన రాజేశ్ వంట చేసేందుకు ఓ గిన్నెలో నీళ్లు పోసి స్టౌవ్ వెలిగించాడు. అప్పటికే కిచెన్‌లోని గ్యాస్ పైప్ నుంచి గ్యాస్ లీకై గది మొత్తం నిండిపోవడంతో భారీ శబ్దంతో పేలుడు ఏర్పడింది. ఈ పేలుడు ధాటికి గది తలుపులు పగిలిపోవడంతోపాటు రాజేశ్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. దీంతో స్థానికుల సాయంతో ఎస్ఆర్‌నగర్‌లోని వెల్‌నెస్ హాస్పిటల్‌లో చేర్చారు. ఈ పేలుడుతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రాజేశ్‌కు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 6: ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. మంగళవారం శంషాబాద్ ఆర్‌జీఐ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా క్యాబ్ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ రాజు, ఎస్ఐలు రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాలకు భవనాలు నిర్మించాలి

అత్తాపూర్, ఫిబ్రవరి 6: కాలనీ సంక్షేమ సంఘాల భవన నిర్మాణాలకు జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని అత్తాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల వాసులు కోరుతున్నారు. డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ, అత్తాపూర్, రాంబాగ్ ప్రాంతాల్లో 25 ఏండ్ల కిందట కొందరు బిల్డర్లు హుడా లేఅవుట్‌లు చేసి ప్లాట్‌లను విక్రయించారు. ఈ లేఅవుట్‌లలో వేలాది గజాల స్థలాలు పార్కులుగా ఉన్నాయి. వీటిలో కొన్ని పార్కులుగా ఉండగా మరికొన్ని నిరుపయోగంగా ఉన్నాయి. చిన్న, చిన్న ప్రభుత్వ స్థలాలు ఉండగా.. గతంలో కాలనీ సంక్షేమ భవనాలకు వినతిపత్రాలు అందజేశామని, చర్యలు తీసుకోలేదని సిరిమల్లె కాలనీ ఫేజ్1 ప్రజలు చెబుతున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు చర్యలు తీసుకొని కాలనీ సంక్షేమ సంఘాల నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నారు.

ఆయాలపై కక్షసాధింపు వీడాలని సీఐటీయూ, సీపీఎం ధర్నా

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆయాలు, సీఐటీయూ నాయకులు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 6 : కన్నబిడ్డల కంటే ఎక్కువగా అనాథ పిల్లల్ని ప్రేమగా చూసుకునే ఆయాలపై కక్షసాధింపు చర్యలను వీడాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు ఈశ్వరరావు అన్నారు. మంగళవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనరేట్ కార్యాలయం ఎదుట తొలగింపునకు గురైన ఆయాలకు మద్దతుగా సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకుడు ఈశ్వరరావు మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను ఆయాలు కలిసిన పుటి నుంచి అధికారులు కక్షగట్టి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శిశువిహార్‌లో గత 13 నెలల కాలంలో 15మంది చిన్నారులు చనిపోయారని.. అందుకు అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. చిన్నపిల్లలకు ఏమైనా జరిగితే హోం అధికారులు, ప్రాజెక్ట్ డైరెక్టరే బాధ్యులని ఆయన హెచ్చరించారు. సీఐటీయూ నాయకుడు, హైదరాబాద్ కార్యదర్శి ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆయాల సమస్యను సామరస్యంగా పరిష్కరించాలన్నారు. ఆయాలను విధుల్లోకి తీసుకునేవరకు ఆందోళనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, సీపీఎం నాయకులు సాయి శేషగిరి రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మా గోడు పట్టించుకోవాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 6 : స్థానికత కోల్పోయి కిలోమీటర్ల దూరంలో ఉద్యోగాలు చేస్తున్నామని, ప్రభుత్వం తమ గోడును పట్టించుకోవాలని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులు వాపోయారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అల్ నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి రాపోలు శేఖర్ మాట్లాడారు. జీవో నం.317 వల్ల తాము స్థానికతను కోల్పోయామని, రాష్ట్రంలో సుమారు 800 వరకు ఉద్యోగులు వేర్వేరు ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయ